


# నవభూమి
## నల్లగొండ
అనుబంధం

23 మార్చి ,2025 ఆదివారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


## 'డబుల్ బెడ్' ఇళ్లు
# నిరుపయోగమేనా?



**భువనగిరి నవభూమి, :** పేదల సొంతింటి కల నెరవేరుస్తామంటూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పథకం ఆశావాహుల కళ్లకు కన్నీళ్లు తెప్పిస్తోంది. ఒకవైపు పూర్తయిన ఇండ్లు నిరుపయోగంగా ఉండగా మరోవైపు అర్ధాంతరంగా నిల్చిన మరిన్ని ఇళ్ల సముదాయం పశు వుల షెడ్డులా మారింది. ఈ భిన్నమైన పరిస్థితి జిల్లా కేంద్రం భువనగిరిలో నెలకొంది. డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన కొత్తలో స్థానిక సింగన్నగూడెంలో నిర్మించిన 444 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కనీసం, తాగునీరు, విద్యుత, డ్రైనేజీ తదితర ఎలాం టి మౌలికవసతులు కల్పించకుండానే ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల ముందు హడావుడిగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను పంపిణీ చేశారు. మౌలిక సదుపాయాల కోసం రూ.4.50 కోట్లతో ప్రతిపాదించారు కూడా. అనంతరం కొలుదీరిన కాంగ్రెస్ ప్రభు త్వం కూడా ఆ ప్రతిపాదనలను సవరిస్తూ త్వరలోనే పనులు పూర్తిచేసి నివాసయోగ్యంగా తీర్చిదిద్ది అప్పగిస్తామని లబ్ధిదారుల్లో ఆశలు రేకెత్తించారు. కానీ నేటికీ సొంతింటి కల నెరవేరని పరిస్థితి ఆ లబ్దిదారులది. ఇదిలా ఉంటే మరింత మందికి సొంతింటిని అందిస్తామని స్థానిక హుస్సేనబాద్ ఇందిరమ్మ కాలనీలో అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రతిపాదించి ప్రారంభించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయం పనులు పలు కారణాలతో అర్ధాంతరంగా నిలిచాయి. ఫలితంగా ఆ మూడంతస్తుల డబుల్‌బెడ్ ఇళ్ల సముదాయం కాస్తా నేడు పశువుల పాకగా రూపాంతరం చెందింది. దీంతో ప్రతిపాదిత పనులను సకాలంలో పూర్తిచేసి, అప్పగిస్తే పేద కుటుంబాలకు నీడనివ్వాల్సిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ప్రభుత్వ నిర్లక్ష్యంతో పశువులకు ఆవాసాలుగా మారాయని డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల ఆశావాహులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిరుపయోగంగా ఉండటానికి ప్రభుత్వం, అధికారులు చూపుతున్న అలసత్వమే కారణమని పలువురు అంటున్నారు.

# గంజాయి విక్రేతలు ఇద్దరు అరెస్ట్

**చిట్యాల, నవభూమి, :** కాలేజీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నల్లగొండ డీఎస్పీ కె.శివరామిరెడ్డి తెలిపారు. శనివారం చిట్యాల సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ లోని ఫతేపూర్ జిల్లా ఖగా మండలం రోషన్‌పూర్ గ్రామానికి చెందిన కమలేశ్‌పాల్, శివపురికి చెందిన నిర్భయసింగ్ యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో నివాసం ఉంటూ ఐస్ క్రీములు విక్రయిస్తూ జీవిస్తున్నారు.

జల్సాలకు అలవాటు పడిన వీరు ఐస్ క్రీములు విక్రయించగా వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో ఉత్తరప్రదేశ్‌కు చెందిన పంకజ్ అనే వ్యక్తి ద్వారా గంజాయిని కొనుగోలు చేసి దానిని ఇక్కడ తీసుకొచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా మార్చి రోడ్డు వెంట గల దాబాల వద్ద లారీ డ్రైవర్లకు, కాలేజీ విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు.

విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం ఉదయం రామన్నపేట రోడ్డులోని ఒక దాబా హెటల్ దగ్గర చిట్యాల సీఐ కె. నాగరాజు, ఎస్ఐ ఎన్.ధర్మా తమ సిబ్బందితో నిఘా పెట్టి అనుమానాస్పదంగా తిరుగుతున్న వీరిద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

వారిని తనిఖీ చేయగా కేజీన్నర గంజాయి లభించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు.



## భూగర్భ జలాలను
# పెంచడమే లక్ష్యం




**సంస్థాన్‌నారాయణపురం, నవభూమి, :** వాన నీటిని సంరక్షించి భూగర్భజలాలను పెంచడమే వాటర్ షెడ్ పథకం ముఖ్య ఉద్దేశమని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండలంలోని పుట్టపాక గ్రామంలో ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన వాటర్ షెడ్ యాత్రను జాయింట్ కమిషనర్ నరసింహులుతో కలిసి ప్రారంభించారు. చెక్ డ్యాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బస్టాండ్‌లో శ్రమదానం చేసి మొక్కలు నాటారు. యాత్రలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జడ్పీ హైస్కూల్లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలోనే మొదటగా పుట్టపాకలో వాటర్‌షెడ్ యాత్రను ప్రారంభించామన్నారు. మండలంలోని జనగాం సెక్టారు కింద 250 మందికి జీవనోపాధి కల్పించేందుకు రూ.1.41కోట్ల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సభ్యులు పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, భూగర్భజల శాఖ డీడీ జ్యోతికుమార్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు భాస్కర్, మాధవరెడ్డి పాల్గొన్నారు. ఆస్తి పన్ను వసూళ్ల టార్గెట్‌ను అధిగమించాలి ఆస్తి పన్ను వసూళ్ల టార్గెట్‌ను అధిగమించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆస్తి పన్ను వసూళ్లు, ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియలపై వీరారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆస్తి పన్ను వసూళ్లను పకడ్బందీగా నిర్వహించాలని, ఇందులో బిల్ కలెక్టర్లతోపాటు వార్డు ఆఫీసర్లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ కోసం వచ్చిన జాబితాలోని ప్లాట్ల యజమానులకు ఫోన్లుచేసి అవగహన కల్పించాలన్నారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ కె.నర్సింహారెడ్డి, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, డీఈఈ రాములు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్లను వెంటనే నిర్మించాలంటూ



## రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

### కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ

### కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు







**కోదాడ మార్చి22(నవభూమి ప్రతినిధి)** రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు తెలిపారు. శనివారం పట్టణంలో పేద ముస్లిం మహిళలకు సంఘ సభ్యులు, దాతలు నలజాల శ్రీనివాసరావు, ముత్తవరపు రామారావులతో కలిసి ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే నేడు పేద ముస్లిం మహిళలకు చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ముస్లింలకు అతి పెద్ద పండుగ అయిన రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 100 మంది పేద ముస్లిం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నలజాల శ్రీనివాసరావు, ముత్తువరపు రామారావు, లైటింగ్ ప్రసాద్, పోటు కోటేశ్వరరావు, సాతులూరి హనుమంతరావు, సాదినేని అప్పారావు, సామినేని శ్రీనివాసరావు, కమార్ సుల్తానా, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక శ్రీఅనగాష్టమి వ్రతాలు

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 22:-** మిర్యాలగూడ పట్టణం రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో శనివారం సామూహిక అనగాష్టమి వ్రతం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున దత్తాత్రేయ అభిషేకంలో అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అనగాష్ట వ్రతంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకి రాముడు, విక్రం, వాసు, అంజిబాబు, పద్మ, భాగ్యలక్ష్మి, సీత, శారద, కళ్యాణి, భవాని పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు.



# ఫ్లై ఓవర్లను వెంటనే నిర్మించాలి

◆ ప్రమాదాలు నివారించాలంటూ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలంటూ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే

**మిర్యాలగూడ నవభూమి:** నార్కెట్పల్లి-అద్దంకి రహదారిపై మిర్యాలగూడ బైపాస్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. బైపాస్ లోని వై జంక్షన్ వద్ద నుంచి నందిపాడు చౌరస్తా మీదుగా టాకా రోడ్డు పొట్టి శ్రీరాములు చౌరస్తా, రాజీవ్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర జరుగుతున్న సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా పాదయాత్రకు మద్దతు తెలిపారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని నినాదాలు చేస్తుండగా ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. ఈ పాదయాత్రను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రారంభించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయంలోని డిఏఓ.శ్రీనివాస్ శర్మ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ బైపాస్ రోడ్డులో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నారని దీనివల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఎంతోమంది శాశ్వత అంగవైకల్యం అయ్యారని తెలిపారు. వై జంక్షన్ చౌరస్తా, రవీంద్ర నగర్ క్రాస్ రోడ్ చింతపల్లి బైపాస్, ఈదులగూడ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల అతివేగంగా వచ్చే వాహనాల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ప్రమాదాలను అరికట్టేందుకు ప్రస్తుత ప్రభుత్వం నాలుగు ఫ్లైఓవర్లు బ్రిడ్జిల నిర్మిస్తామని గత ఆరు నెలల క్రితం సంబంధిత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేత శంకుస్థాపన భూమి పూజ చేయించారని తెలిపారు. భూమి పూజ జరిగే ఆరు నెలలు దాటిన ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని, నిత్యం ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ప్రభుత్వం నుండి స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలను వెంటనే నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాల కోసం రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాల కోసం సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర చేశామని ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణరావు, గాదె పద్మ, జిల్లా నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగా రెడ్డి, పాదురీ శశిధర్రెడ్డి, వినోద్ నాయక్, రేమిడాల పరశు రాములు, పి.వరలక్ష్మి, చౌగాని సీతారాములు, ఆయూబ్, ఎండి.అంజద్, అరుణ, దేశిరంనాయక్, రాంచంద్రు, కోటిరెడ్డి, దయానంద, పి.గోవర్దన, ఊర్మిల, మున్ని, కౌసల్య, రాంరెడ్డి, కృపాకర్రెడ్డి, వాడపల్లి రమేష్, మాధవరెడ్డి, కోన్రెడ్డి వెంకట్రెడ్డి, బీబమ్మ, సూర్యం, చౌగాని బిక్షం, లింగయ్య, రామకృష్ణ, క్రాంతి, జగన్నాయక్, సాంబనాయక్ పాల్గొన్నారు.








# రైతులకు అండగా పిఏసిఎస్

చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 22** పురపాలక కేంద్రంలో శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి . అనంతరంసర్వసభ్య సమావేశంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గడిచిన 24, 25 ఆర్థిక సంవత్సరంలో పిఏసిఎస్ 20 కోట్ల రూపాయల లావాదేవీలు జరిపి 80 లక్షల రూపాయల నికర లాభాన్ని పొందిందని ఆయన తెలిపారు. కాగా ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉండే విధంగా యూరియా అందుబాటులో తేవడమే తోపాటు అన్ని సేవలను విస్తృత పరుస్తున్నామని ఆయన తెలిపారు. రానున్న ధాన్యం కొనుగోలు సీజన్లో పిఏసిఎస్ నిర్వహిస్తున్న 16 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 8 షెడ్లను పూర్తి చేసామని రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో షెడ్లను పూర్తి చేసి రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. రైతుల సహకారంతో రానున్న రోజుల్లో పిసిఎస్ ని మరింత అభివృద్ధి పరిచే విధంగా ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి, కుక్క దానయ్య , డైరెక్టర్లు రామస్వామి చంద్రశేఖర్ రెడ్డి, మద్ది చంద్రారెడ్డి, నల్లకిష్టమ్మ, కంబాలపల్లి సత్తయ్య, గుర్రం లక్ష్మారెడ్డి, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, సిద్ధమని రాజ మల్లేష్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, మాజీ చైర్మన్ సిద్ధగోని రంగయ్య, సీఈవో బాల్రెడ్డి, సిబ్బంది శ్రీధర్ రెడ్డి నాని రెడ్డి, రైతులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారంటీలపై చేతులెత్తేసిన కాంగ్రెస్

**సంస్థాన్ నారాయణపురం, నవభూమి** ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయడం చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచుతారా అని ప్రశ్నించారు.నారాయణపురం మండలంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో చుక్కనీరు లేకపోవడంతో వరి పంటలు పూర్తిగా ఎండిపోయినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. శివన్నగూడెం ప్రాజెక్టు త్వరగా పూర్తిచేసి ఇబ్రహీంపట్నం చెరువుని రిజర్వాయర్‌గా చేసి ఆ నీటితో మండలంలోని చెరువులను నింపాలని, లేని పక్షంలో మూసీ జలాలను శుద్ధిచేసి సాగునీరు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వీరాజు గౌడ్, నాయకులు బచ్చనగోని దేవేందర్, దూడల భిక్షం, భాస్కర్ నరసింహ, జక్కర్తి బిక్షం, సుధాకర్ రెడ్డి, బండ మీది కిరణ్, ఎలిజాల శ్రీను పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రైతు సంఘం మహాసభ

## రైతు సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు బంటు



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 22:-** రైతుల సమస్యల పరిష్కారమే ఎజెండగా రైతు సంఘం మహాసభ జరుగుతుందని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 23న దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి జిపి రెడ్డి గార్డెన్లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 15వ మహాసభ జరుగుతుందని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన ఘన చరిత్ర ఆల్ ఇండియా కిసాన్ (ఏఐకెఎస్) ఉందన్నారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం తాకట్టు పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారం కోసం స్వామినాథన్ కమిషన్ సూచనలు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ, ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, మాజీ శాసనసభ్యులు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉజ్జిని యాదగిరిరావు హాజరవుతారన్నారు

# జమిలి ఎన్నికలతోనే దేశాభివృద్ధి

## సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల చంద్రశేఖర్ రెడ్డి

## ఒక దేశం ఒకే ఎన్నికల నినాదంతో బిజెపి అనుసరించే జమిలి ఎన్నికలతోనే దేశాభివృద్ధి సాధ్యమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు

**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 22** పురపాలక కేంద్రంలో శనివారం కర్నాటి కల్యాణ వేదిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బిజెపి సమావేశానికి ముఖ్య అతిథిగా నా హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఒక్కసారి సాధారణ ఎన్నికలు నిర్వహించాలంటే 60 వేల కోట్లు ఖర్చు అవుతున్న ఈ నేపథ్యంలో దేశ సంపద తో పాటు సమయం పూర్తిగా వృధా అవుతున్న నేపథ్యంలో బిజెపి తీసుకొస్తున్న జమిలి ఎన్నికలకు ప్రతి ఒక్కరు మద్దతు పలికి దేశ సంపదను కాపాడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ,మండల శాఖ అధ్యక్షులు దబ్బీకార్ సాహెష్, గుండ్ల రాజు యాదవ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చెక్క కృష్ణ, జమిలి ఎన్నికలకు కన్వీనర్ నోముల గణేష్ , కో కన్వీనర్ బసవలింగం, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, ఎస్సీ జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు చేరుకు వెంకటేష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి గోలనకొండ ప్రభాకర్, ఏల శ్రీనివాస్, సీనియర్ నాయకులు చింతల రామకృష్ణ, కొంతం శంకర్, పల్లకాడి బసవయ్య, సీతా లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ,నాయకులు ఒంటెద్దు సత్యం, గోదాసు లింగస్వామి, శ్రవణ్, శ్రీకాంత్, జ్ఞానేశ్వర్ ,సిద్ధు, పాండు, మహేష్, తదితరులు ఉన్నారు.




# కోళ్ల ఫారంలో కొనసాగుతున్న రక్షణ చర్యలు





**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 22:** కోళ్ల ఫారం సిబ్బందికి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారులు.దోతిగూడెంలోని పౌల్ట్రిఫారంలో సోకిన బర్డ్ ఫ్లో నేపథ్యంలో పూర్తిస్థాయి రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా పశు వైద్యాధికారి పి జానయ్య తెలిపారు.ఆదివారం మండలంలోని దోతి గూడెం గ్రామంలో పిట్ట శ్రీనివాస్ రెడ్డి ఫారంలో సోకిన బర్డ్ ఫ్లోలో రెండో రోజు రక్షణ చర్యలను జిల్లా పశువైద్య అధికారులు పూర్తిస్థాయిలో చేపట్టారు. ఈ సందర్భంగా. ఫాల్ట్రిఫారంలోని మిగిలిన కోళ్లను భూమిలో పాతి పెట్టడమే కాకుండా ఫారాన్ని పూర్తిగా శుభ్రపరిచి దాన్ని శానిటైజేషన్ చేశామని వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ ఫారంలో మిగిలిపోయిన ఫీడ్ తో పాటు కోళ్ల వ్యర్థాలను గుంతతో పాతి పెట్టడమే కాకుండా ఫారాన్ని పూర్తిస్థాయిలో శానిటేషన్ పరిచి ఫారం లో పరిచమని వారు తెలిపారు. పనిచేస్తున్న సిబ్బందిని వైద్య పరీక్షలను చేపించామని ఆయన తెలిపారు. రానున్న మూడో నెలలో రేపుఫారాన్ని సీజ్ చేయడమే కాకుండా చుట్టుపక్కల కిలోమీటర్ల మేరకు పూర్తిస్థాయిలో నిషేధ ప్రాంతంగా ప్రకటిస్తూ ఎచ్చుకలు జారీ చేశామని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి శ్రీనివాస్, వివిధ మండలాల అధికారులు రామచంద్రారెడ్డి తోపాటు మండల వైద్యాధికారి శ్రీవాణి తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు : బేజాడి కుమార్

**భూదాన్ పోచంపల్లి-నవభూమి, :** విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నట్లు ప్రగతిశీల యువజన సంఘం ( పి వై ఎల్ ) రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మామిడాల ప్రవీణ్, సిద్దేశ్వర్ తెలిపారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో ప్రగతిశీల యువజన సంఘం, పీడీఎస్‌యూ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే భగత్ సింగ్ వర్ధంతి పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈనెల 29న భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు అందరూ హాజరుకావాలని కోరారు. బీజేపీ మతోన్మాద పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ, జిల్లా నాయకులు ఎలగందుల సిద్దులు, పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు పాల్గొన్నారు.



# ఆస్తిపన్ను మొండి బకాయిదారులపై కొరడా ఝుళిపిస్తున్న అధికారులు...

## సీలు ఎందుకంటూ చెల్లిస్తున్న కొందరు










**మిర్యాలగూడ నవభూమి, మార్చి 22:-** మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఒక వైపు అధికారులు ఆస్తి పన్నులు చెల్లించని వారిపై కొరడా ఝుళిపిస్తు ఆస్తులకు సీలు వేస్తుండగా మరో వైపు సీలు వరకు ఎందుకు పోవాలని పన్నులు చెల్లిస్తున్నారు. రూ. 1,22,012లు బకాయి ఉన్న ఎం. సోమమ్మకు రెడ్ నోటీసు, రాచరి విజయలక్ష్మి రూ. 1,31,300లు బకాయి ఉండటంతో రెడ్ నోటీసు, టిఎస్ఆర్టీసీ షాపులు రూ. 4,26,624లు బకాయి ఉండగా రెడ్ నోటీస్ అందజేశారు. అదేవిధంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనం రూ. 98,702లు ఆస్తి పన్ను బకాయి చెల్లెస్తూ కమీషనర్ ఎండి. యూసుఫ్ కు అందజేశారు. రెడ్డి కాలనీలో న్యూ మూన్ స్కూల్ రూ. 2,37,344లు చెక్కు అందజేశారు. ఎం. పాండురంగాచారి రూ. 1,33,770లు చెల్లించారు. టీజీ ఎస్పీడీసిఎల్ డివిజన్ కార్యాలయ బకాయి చెల్లించాలని నోటీస్ అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి పాల్గొన్నారు.

# ధరణిలో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు : కలెక్టర్ హనుమంతరావు

**యాదగిరగుట్ట, నవభూమి, :** ధరణిలో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను హెచ్చరించారు. యాదగిరిగుట్ట తాసీల్దార్ కార్యాయాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా నాయబ్ తాసీల్దార్, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధరణిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. తాసీల్దార్ కార్యాలయంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్‌కి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కోర్ట్ రిజిస్టర్ ని పరిశీలించారు. కుల ధ్రువీకరణ, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఇతర సేవలను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు.

## బెట్టింగ్ యాప్స్ కేసు.. ఒక్కొక్కరికీ చుక్కలు చూపిస్తున్న పోలీసులు

**సూర్యాపేట, నవభూమి, :** సూర్యాపేటలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు నమోదు అయ్యింది. నూతనకల్ పోలీస్‌స్టేషన్‌లో యూట్యూబర్ ఇన్ఫ్లుయెన్సర్ భయ్యా సన్నీ యాదవ్‌పై కేసు నమోదు చేశారు పోలీసులు. సన్నీయాదవ్ విదేశాల్లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు.. లుక్‌ఔట్ సర్క్యులర్ జారీ చేశారు. ఈనెల 5న సన్నీ యాదవ్‌పై బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌పై సుమోటో కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే కేసు నమోదు చేసిన పోలీసులు తాజాగా లుక్‌ఔట్ నోటీసులు జారీ చేశారు. త్వరలోనే అతడిని పట్టుకుంటామని సూర్యాపేట పోలీసులు చెబుతున్నారు. దేశ విదేశాల్లో బైక్‌పై రైడ్ చేస్తున్న సన్నీ యాదవ్.. ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్, సోషల్ మీడియా వేదికగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశాడు.ఈ నేపథ్యంలోనే ఈనెల 5న నూతనకల్ పోలీస్‌స్టేసన్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పుడు లుక్‌ఔట్ నోటీసులు జారీ చేయడంతో ఎలాగైన సన్నీ యాదవ్‌ను విదేశాల నుంచి రప్పించి అరెస్ట్ చేయాలని పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు సన్నీ యాదవ్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని యూట్యూబర్ పిటిషన్ వేశారు. దీనిపై విచారించిన హైకోర్టు.. తదుపరి విచారణ ఈనెల 24కు వాయిదా వేసింది.వరుస కేసులు..ఇక.. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేస్తున్న వారిపై రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు వరుసగా కేసులు నమోదు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో మైనంపల్లి హనుమంతరావు ఫిర్యాదు చేశారు. బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల్లో బెట్టింగ్ చేసి డబ్బు పోగొట్టుకొని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మైనంపల్లి హనుమంతరావు ఫిర్యాదు చేశారు.

## దోసపాడు పాఠశాలకి అన్‌డ్రాయిడ్ టీవీ బహుకరణ



**పెన్‌పహాడ్, మార్చి 22 (నవభూమి)** మన ఊరు మనబడి కి పూర్వ విద్యార్థుల చేయూత అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు పిండిగ నర్సయ్య, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మామిడి వెంకన్న అన్నారు.శనివారం మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల దోసపహాడ్ ఫ్రెండ్స్ యూత్ (మేముసైతం) సభ్యులు, కొండేటి శ్రీకాంత్ రెడ్డి, జూకూరి సతీష్ జ్ఞాపకార్థం. ఒకటవ,రెండవ,తరగతి విద్యార్థులకు ఐసిటి పాఠాలు బోధించుటకు. 15 వేల రూపాయల టీవీ ని ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరసయ్య మాట్లాడుతూ దోసపహాడు గ్రామంలోని పూర్వ విద్యార్థులు,యువత, ఉద్యోగస్తులు, గ్రామస్తులు, పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావడం హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రాయికింది వెంకటేశ్వర్లు, వై వెంకన్న, ఎస్ విప్ల కుమార్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్ఐ రవీందర్

**కట్టంగూర్, నవభూమి, :** క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ జిల్లా కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవీందర్ అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ చట్ట విరుద్ధమని ఇది ఆర్థికంగా, సామాజికంగా జీవితాలను నాశనం చేస్తుందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.క్రికెట్ బెట్టింగ్‌ల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయన్నారు. శ్రమించకుండా వచ్చే నగదు వెనుక అనేక నష్టాలు దాగి ఉండడంతో పాటు కేసుల్లో నిందితులుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. యువత, విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలని కోరారు. మండల వ్యాప్తంగా బెట్టింగ్ లపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని కావునా పిల్లలపై తల్లిదండ్రులు కూడా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. బెట్టింగ్ కార్యకలాపాలు జరిగినట్లయితే వెంటనే డయల్ 100కు కాల్ చేసి తెలుపాలన్నారు.

### బుద్ధవనాన్ని సందర్శించనున్న

# మిస్ వరల్డ్ పోటీదారులు

**నల్లగొండ, నవభూమి, :** మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. 2025 మే 7 నుండి 31వ తేదీ వరకు ఈ పోటీలు హైదరాబాద్ వేదికగా జరుగనున్నాయి. ఈ పోటీలో 140కి పైగా దేశాల నుండి సుందరీమణులు పాల్గొననున్నారు. 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం తన గొప్ప వారసత్వం, శక్తివంతమైన సంస్కృతి, పర్యాటక ఆకర్షణలను ప్రదర్శించాలని ప్రణాళిక వేసింది. పర్యాటక, సాంస్కృతిక శాఖ దీనిని తెలంగాణ గ్రామీణ సౌందర్యం, అలాగే సంప్రదాయాలను ప్రపంచ పటంలో ఉంచడానికి ఒక సువర్ణావకాశంగా భావిస్తోంది.25 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం నగరంలోని 12 ప్రదేశాల్లో అలాగే వరంగల్, నల్లగొండ, యాదాద్రి భువనగిరిలోని మరికొన్ని ప్రదేశాల్లో నిర్వహించబడుతుంది. రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక, ఇతర ప్రదేశాల సందర్శనలు ఇందులో ఉన్నాయి. రాష్ట్ర పర్యాటక శాఖ ఈ అంతర్జాతీయ కార్యక్రమం ద్వారా రాష్ట్ర గొప్ప సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రదర్శించడానికి అదేవిధంగా పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి అవకాశంగా భావిస్తుంది.ఈ క్రమంలో ప్రపంచ బౌద్ధ పర్యాటకులను ఆకర్షించడానికి ఎంపిక చేయబడిన కృష్ణ నది ఒడ్డున ఉన్న నాగార్జునసాగర్ వద్ద గల బుద్ధవనం ప్రాజెక్టును మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించనున్నారు. దీంతో మిస్ వరల్డ్ పోటీదారులు ఈ బౌద్ధ వారసత్వ ప్రదేశాన్ని అన్వేషించడానికి వివరణాత్మక టూర్ ప్లాన్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ రూపొందించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పర్యటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి అవసరమైన ఏర్పాట్లపై శనివారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి బుద్ధవనంలో సమీక్ష నిర్వహించారు.బుద్ధపూర్ణిమ నాడు బుద్ధవనం సందర్శించనున్న మిస్ వరల్డ్ పోటీదారులు సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే ప్రపంచ సుందరీమణులు ధ్యానం నిమిత్తం బుద్ధ వనాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు. అందువల్ల ఇక్కడ ఏర్పాట్ల నిమిత్తం సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. వారు బుద్ధవనంతో పాటు, విజయ విహార్, నాగార్జునసాగర్ డ్యామ్‌ను సందర్శించనున్నట్లు వెల్లడించారు. మే 12న బుద్ధపూర్ణిమ సందర్భంగా బుద్ధవనంలో నిర్వహించే కార్యక్రమాలతో పాటు ధ్యానంలో పాల్గొనేందుకు మిస్ వరల్డ్ పోటీదారులు రానున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కళాకారులతో స్వాగత కార్యక్రమం, డ్రోన్ షో వంటివి ఏర్పాటు చేయాలని, వారందరికీ అవసరమైన రాత్రి భోజనం, వసతి సౌకర్యాలు అన్నింటిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని, ఇందుకు సమగ్రంగా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.రెవెన్యూ యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీదారులకు అవసరమైన ఏర్పాట్లను రెవెన్యూ యంత్రాంగం తరఫున చేస్తామని, వారికి అవసరమైన వసతి, సౌకర్యాలు కల్పిస్తామని, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఇన్‌చార్జిగా ఉంటారని తెలిపారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. బుద్ధవనం సందర్శించే ప్రపంచ సుందరి పోటీదారులందరికి పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తామని, ఆరోజు బుద్ధవనం వచ్చే వారికి పాసులను జారీ చేయడంతో పాటు, పోలీస్ సెక్యూరిటీని, అంబులెన్స్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం ఎండీ ప్రకాశ్‌రెడ్డి, కలెక్టర్, ఎస్పీ బుద్ధ చరిత వనం, బోటింగ్ పాయింట్, నాగార్జునసాగర్ డ్యామ్ తదితరాలను సందర్శించారు.ఈ సమావేశానికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఏఎస్పీ మౌనిక, బుద్ధవనం ఓఎస్డీ సుబాన్ రెడ్డి, పురావస్తు శాఖ కన్సల్టెంట్ శివనాగిరెడ్డి, పర్యాటకశాఖ జనరల్ మేనేజర్లు సూర్యప్రకాశ్, ఇబ్రహీం, పర్యాటక శాఖ ఇంజినీరింగ్ అధికారులు, అటవీశాఖ అధికారి సంగీత, ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు.








### 25న మునుగోడు తాసీల్దార్

# కార్యాలయం వద్ద ధర్నా : బండ శ్రీశైలం

**మునుగోడు, నవభూమి, :** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరుతూ ఈ నెల 25న మునుగోడు తాసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వేలాదిగా తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పెషల్ అధికారుల పాలనతో గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నట్లు తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీల పదవీకాలం ముగిసి సంవత్సరం గడుస్తున్నా గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. గ్రామ కార్యదర్శిలు కనీస వసతులను ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.సంవత్సరాల తరబడి రేషన్ కార్డు, పింఛన్, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత గ్యాస్, ఉచిత విద్యుత్ పథకం కోసం అర్హులు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వం తక్షణమే గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేశ్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య, కట్టా లింగస్వామి, దొండ వెంకన్న, గోసుకొండ రాములు, కల్వలపల్లి గ్రామ కార్యదర్శి వంటేపాక అయోధ్య పాల్గొన్నారు.

